హసన్‌పర్తి : కూలీలకు రెయిన్ కవర్లు పంపిణీ చేస్తున్న రాకేశ్‌రెడ్డి

భీమదేవరపల్లి: ముల్కనూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

పరకాల : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హనుమకొండ చౌరస్తా : కేటీఆర్ బర్త్ డే వేడుకలు నిర్వహిస్తున్న చందర్

ఘనంగా కేటీఆర్ బర్త్ డే

- జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు
- కేకులు కట్ చేసి స్వీట్ల పంపిణీ.. ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కాజీపేట/భీమదేవరపల్లి/ఎల్కతుర్తి/హసన్‌పర్తి/పరకాల/ఐనవోలు/శాయంపేట/హనుమకొండ చౌరస్తా/ధర్మసాగర్: కాజీపేటలోని 47, 48, 61, 62, 63 డివిజన్లలో కేటీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలో బీఆర్ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్, సోమిడిలో సుంచు అశోక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఫాతిమానగర్‌లోని హౌస్ ఆఫ్ జాయ్ ఆశ్రమంలో 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు మానసిక దివ్యాంగులకు స్వీట్లు, పండ్ల పంపిణీ చేశారు. డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్, రంజిత్, దువ్వ కనుకరాజు, నాయకులు సుంచు అశోక్, కాటాపురం రాజు, తేలు సారంగపాణి, బస్వ యాదగిరి, అఫ్జల్, హుస్సేన్, సోనీ, మర్యాల కృష్ణ, దానం, నాగరాజు పాల్గొన్నారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండలాధ్యక్షుడు మండల సురేందర్, నాయకులు శనిగరం సదానందం, సల్పాల తిరుపతి, గద్ద కుమారస్వామి, రచ్చ సంపత్, ఎల్తూరి ప్రభాకర్ పాల్గొన్నారు. ఎల్కతుర్తిలో మండలాధ్యక్షుడు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో బస్టాండు కూడలిలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మాజీ ఎంపీపీ మ్యాకల స్వప్న, నాయకులు తంగెడ నగేశ్, ఎల్తూరి స్వామి, కడారి రాజు, పోరెడ్డి రవీందర్‌రెడ్డి, తంగెడ మహేందర్ పాల్గొన్నారు. హసన్‌పర్తి మండలంలోని వంగపహాడ్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగు రాకేశ్‌రెడ్డి వ్యవసాయ కూలీలకు వాన కాగితాలను పంపిణీ చేశారు. ప్రజా జీవితంలో నాయకుల పుట్టినరోజున పలువురికి సాయం చేయాలనే దృక్పథంతో వ్యవసాయ కూలీలకు రెయిన్ కవర్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్పొరేటర్ రవినాయక్ పాల్గొన్నారు. బైరాన్‌పల్లిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండి రజినీకుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి మొక్కలు నాటారు. మాజీ సర్పంచ్ సాంబరెడ్డి, గ్రామ అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి మాజీ ఎంపీటీసీ మంజులా కుమార్‌స్వామి, జట్టి రాజేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు. పరకాల బస్టాండ్ సెంటర్‌లో కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, నాయకులు బండి సారంగపాణి, చందుపట్ల తిరుపతిరెడ్డి, నల్లెల్ల లింగమూర్తి, గుండెబోయిన నాగయ్య, శనిగరపు నవీన్, పంచగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు. శాయంపేటలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి కేక్ కట్ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ శరత్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారెపల్లి నందం, రాంశెట్టి లక్ష్మారెడ్డి, పోతు రమణారెడ్డి, అరికిల్ల ప్రసాద్ పాల్గొన్నారు. శాయంపేట ప్రభుత్వ దవాఖానలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పొడిశెట్టి గణేశ్, పత్తిపాక గ్రామ అధ్యక్షుడు పసుల ప్రవీణ్, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు రాజ్‌మహ్మద్, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, అరికెళ్ల వెంకట్, వైద్యాధికారి సాయికృష్ణ ఉన్నారు. నేరేడుపల్లి గ్రామంలో సిరికొండ యువసేన జిల్లా నాయకుడు బేరుగు రాకేశ్ మొక్కలు నాటారు. ఆరిఫ్, సందీప్, లడ్డూ పాల్గొన్నారు. ఐనవోలులో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేశారు. నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కుమార్, ప్రధాన కార్యదర్శి అశోక్, ఉపాధ్యక్షుడు నాగరాజు, బీసీ సెల్ అధ్యక్షుడు రఘువంశీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజు, పట్టాపురం ఎల్లాగౌడ్, వెంకటరమణ, చందు, మహేశ్ పాల్గొన్నారు. నగరంలోని 5వ డివిజన్ అధ్యక్షుడు పున్నం చందర్ ఆధ్వర్యంలో కొత్తూరు జెండా పోచమ్మ గుడి వద్ద బర్త్ డే వేడుకలు నిర్వహించారు. పండగ సాగర్, కానుగంటి అరవింద్, నారాయణగిరి రాజు, దాసరి సమ్మయ్య, విశాల్, రవి, ప్రభాకర్, రాము, వికాస్, మురళి, వెంకన్న, భాస్కర్, ప్రభాకర్, రవళి, ప్రవళిక, రమ పాల్గొన్నారు. ధర్మసాగర్ మండలం కరుణాపురం ఎన్‌హెచ్ వద్ద బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి గుర్రపు ప్రవీణ్ కేటీఆర్ బర్త్ డే కేక్ కట్ చేశారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుర్సుపెల్లి రమేశ్, చిల్పూర్ మండల యూత్ ఉపాధ్యక్షుడు ఆరూరి రవిచందర్, గ్రామ ప్రధాన కార్యదర్శి కొల్లూరి స్వామాట్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గడ్డం ప్రతాప్ పాల్గొన్నారు.

భద్రకాళికి పూజలు చేస్తున్న మాజీ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్

ఫాతిమానగర్‌లో దివ్యాంగులకు స్వీట్లు, పంపిణీ చేస్తున్న పార్టీ శ్రేణులు

బల్దియాలో ముగ్గురు డీఈల బదిలీ

వరంగల్, జూలై 24 : గ్రేటర్ కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగంలో ముగ్గురు డీఈలను బదిలీ చేస్తూ ఈఎన్‌సీ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. డీఈ ఎస్.సంజయ్‌కుమార్‌ను గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌కు, టీ రవికుమార్ వరంగల్ పబ్లిక్ హెల్త్ సబ్ డివిజన్‌కు, ఇస్రత్ జహాన్ తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ యూనిట్-3కి బదిలీ అయ్యారు.

108 సిబ్బందికి లైఫ్ సేవియర్ అవార్డులు

వరంగల్, జూలై 24 : ఈఎంఆర్ఐ 108 అత్యవసర అంబులెన్స్‌లో సేవలు అందిస్తున్న మెడికల్ టెక్నీషియన్ కరుణాకర్, పైలట్ కోటేశ్‌కు లైఫ్ సేవియర్ అవార్డులు లభించాయి. మూడు నెలల్లో లో అత్యుత్తమ పనితీరు కనబర్చినందుకు బుధవారం 108 సంస్థ తెలంగాణ ప్రధాన కార్య నిర్వహణాధికారి ఎంఏ ఖాలిద్ అవార్డులను ప్రదానం చేశారు. జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్, జిల్లా మేనేజర్ రాజ్‌కుమార్, లక్ష్మణ్, చంద్రశేఖర్, నరేశ్ పాల్గొన్నారు.

సిబ్బంది బదిలీలు నిలిపివేయాలి

వరంగల్, జూలై 24 : మున్సిపల్ శాఖలో నాలుగో తరగతి ఉద్యోగుల బదిలీలను నిలిపివేయాలని కోరుతూ బుధవారం హైదరాబాద్‌లోని సీడీఎంఏ కార్యాలయ అదనపు సంచాలకుడు జాన్ శాంసన్‌ను రాష్ట్ర మున్సిపల్ కార్మిక సంఘం, బల్దియా కార్మిక సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ కార్మిక సంఘ రాష్ట్ర కార్యదర్శి ఏసురత్నం, పోతరాజు సారయ్య, టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల భిక్షపతి, మున్సిపల్ జేఏసీ అధ్యక్షుడు వేల్పుల ధర్మరాజు, రాజారపు భాస్కర్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి, రఘు, మూర్తిరాజు, కృష్ణస్వామి, నాగరాజు, శ్యామ్ పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

ధర్మసాగర్, జూలై 24 : విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సీఐ మహేందర్ అన్నారు. మండలంలోని పెద్దపెండ్యాల జడ్పీఎస్ఎస్‌లో బుధవారం విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ కొమ్మాలు, హెచ్ఎం రాజేందర్ పాల్గొన్నారు.

సర్కారు బడులపై నమ్మకం పెంచాలి

ఐనవోలు, జూలై 24 : ఉపాధ్యాయులు ఇంకా కష్టపడి ప్రభుత్వ పాఠశాలపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని పెంచాలని డీఈవో వాసంతి సూచించారు. మండలంలోని ఒంటిమామిడిపల్లి పాఠశాలను బుధవారం తనిఖీ చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు భిన్నంగా ప్రజల భాగస్వామ్యంతో విజయ పథంలో దూసుకెళ్తున్న ఈ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల నమోదు ఎలా ఉంది? ఏకరూప దుస్తులు అందరికీ అందాయా? పాఠ్య పుస్తకాలు ఇచ్చారా? అని ఆరా తీశారు. ఈ విద్యా సంవత్సరం కొత్తగా 67 మంది విద్యార్థులు చేరగా, మొత్తం 520 మంది విద్యార్థులు ఉన్నట్లు హెచ్ఎం ప్రతాప్ రత్నకుమార్ తెలిపారు. ఎన్ఎంఎంఎస్ లాంటి జాతీయ స్థాయి పరీక్షలో ఏడుగురు విద్యార్థులు అర్హత సాధించడం గొప్ప విషయమన్నారు.

మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు చర్యలు

వరంగల్, జూలై 24 : కార్పొరేషన్ కార్యాలయంలో ఇందిరా మహిళా క్యాంటీన్ల ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మేయర్ గుండు సుధారాణి మెప్మా అధికారులను ఆదేశించారు. బుధవారం కార్పొరేషన్‌లో క్యాంటీన్ల ఏర్పాటుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బల్దియా ప్రధాన, కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయంతో పాటు నగరంలో 5 క్యాంటీన్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగస్వామ్యం అయ్యేలా స్వయం సహాయక బృందాలను ప్రోత్సహించాలని మెప్మా అధికారులకు సూచించారు. మెప్మా టౌన్ ప్రాజెక్ట్ అధికారి కోలా రాజేశ్‌కుమార్, టీఎంసీ రమేశ్, సీవోలు రమేశ్, శ్రీలత, అలీ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

కేయూ ప్రీ పీహెచ్‌డీ ఫీజు విడుదల

హనుమకొండ చౌరస్తా, జూలై 24 : కేయూ ప్రీ పీహెచ్‌డీ ఫీజు నోటిఫికేషన్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి సౌజన్య బుధవారం విడుదల చేశారు. సైన్సు, ఆర్ట్స్, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, సోషల్ సైన్సు, ఎడ్యుకేషన్, లా, ఫార్మసీ, ఇంజినీరింగ్ టెక్నాలజీ ఫ్యాకల్టీల పరిశోధక విద్యార్థులు తమ అప్లికేషన్లను ఈ నెల 31 వరకు సబ్మిట్ చేయొచ్చని, అపరాధ రుసుం రూ.250తో ఆగస్టు 7 వరకు చెల్లించొచ్చని పేర్కొన్నారు.

గంజాయి సేవిస్తున్న వారిపై కేసు

నయీంనగర్, జూలై 24 : కేయూసీ పోలీసు స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న వ్యక్తులపై ఎస్సై రవీందర్ బుధవారం కేసు నమోదు చేశారు. గుండ్ల సింగారం కెనాల్ పొదల చాటున ముచ్చర్ల నాగారానికి చెందిన కుక్కమూడి రాహుల్, కమలాపురానికి చెందిన పసునుటి రవీందర్ సిగరెట్లలో గంజాయి సేవిస్తూ పోలీసులను చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. కాజీపేట రైల్వే స్టేషన్ ఏరియాలో గుర్తుతెలియని వ్యక్తుల నుంచి గంజాయి కొనుగోలు చేసినట్లు చెప్పారని ఎస్సై వివరించారు.

జేఎన్ఎస్‌ను సందర్శించిన శాట్ డైరెక్టర్ లక్ష్మి

హనుమకొండ చౌరస్తా, జూలై 24 : జేఎన్ఎస్‌ను రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాట్) డైరెక్టర్ కొర్ర లక్ష్మి బుధవారం సందర్శించారు. హనుమకొండ డీవైఎస్‌వో గుగులోత్ అశోక్‌కుమార్ జేఎన్ఎస్‌కు సంబంధించిన వివరాలను ఆమెకు వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన సింథటిక్ ట్రాక్‌ను పరిశీలించారు. అనంతరం శాట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రీజినల్ స్పోర్ట్స్ హాస్టల్లో మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. హనుమకొండలో క్రీడా వసతుల ఏర్పాటుకు రూ.14 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని వివరించారు.

జేఎన్ఎస్‌లోని సింథటిక్ ట్రాక్‌ను పరిశీలిస్తున్న శాట్ డైరెక్టర్ లక్ష్మి

అవెన్యూ ప్లాంటేషన్ పనుల్లో వేగం పెంచాలి

వరంగల్, జూలై 24 : అవెన్యూ ప్లాంటేషన్ పనుల్లో వేగం పెంచాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఉద్యానవన అధికారులను ఆదేశించారు. బుధవారం కార్పొరేషన్‌లో ఆమె మాట్లాడుతూ పార్కులు పరిశుభ్రంగా ఉండేలా సహాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. మొక్కలు నాటేందుకు ట్రాక్టర్ మౌంటెడ్ వాహనాన్ని అద్దెకు తీసుకుని పనులను వేగవంతం చేయాలన్నారు. జియో ట్యాగింగ్‌తో ఫొటోలు తీసుకోవాలన్నారు. 66 డివిజన్లలో ఎంపిక చేసిన చెరువుల కట్టలను శుభ్రం చేసి మొక్కలు నాటే ప్రక్రియను చేపట్టాలన్నారు. కేంద్రం నగర వాటిక కార్యక్రమం చేపట్టిన నేపథ్యంలో అటవీ శాఖ ఇంజినీర్లను సమన్వయం చేసుకుని అందులో భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. బల్దియాలో నిర్వహిస్తున్న 8 నర్సరీల్లో పెంచుతున్న మొక్కల సమాచారం అందుబాటులో ఉండాలన్నారు. సమావేశంలో హార్టికల్చర్ అధికారి రమేశ్, సహాయ అధికారులు ప్రిన్సి, అశ్విని, ప్రియాంక పాల్గొన్నారు.

హార్టికల్చర్ అధికారుల సమావేశంలో కమిషనర్ అశ్వినితానాజీ వాకడే

ఔత్సాహిక ఎస్‌హెచ్‌జీ సంఘాలను గుర్తించాలి

ఇందిరా మహిళా శక్తి పథకంలో ఔత్సాహిక స్వయం సహాయక సంఘాలను గుర్తించాలని కమిషనర్ మెప్మా అధికారులను ఆదేశించారు. బల్దియా వ్యాప్తంగా 125 యూనిట్ల ఏర్పాటు చేయడం లక్ష్యంగా ఉందన్నారు. అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, టీపీఆర్‌వో కోలా రాజేశ్‌కుమార్, టీఎంసీ రమేశ్, సీవోలు రమేశ్, శ్రీలత, అలీ పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం మరమ్మతులను పూర్తి చేయాలి

బల్దియా ఆవరణలోని ఇండోర్ స్టేడియం మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించిన ఆమె చేపట్టాల్సిన మరమ్మతులపై అధికారులతో చర్చించారు. స్టేడియం పైకప్పు నుంచి వర్షం నీరు కురుస్తుండడంతో ఫ్లోరింగ్ దెబ్బతింటున్నదని అధికారులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆమె వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. ఆగస్టు 15 సందర్భంగా బల్దియా తరుపున స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేయాలన్నారు. డీఎఫ్‌వో శంకరలింగం, ఈఈ రాజయ్య, డీఈ రవికుమార్, ఏఈ రాగి శ్రీకాంత్, స్టేడియం సిబ్బంది భరత్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కంలేశ్ పాల్గొన్నారు.

రుణమాఫీపై సందేహాలు నివృత్తి చేయాలి

వరంగల్, జూలై 24 : రుణమాఫీపై రైతుల సందేహాలను ఓపికగా నివృత్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18న రూ.లక్ష పంట రుణం మాఫీ చేసిన నేపథ్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన రుణమాఫీ సహాయ కేంద్రాన్ని బుధవారం తనిఖీ చేశారు. రైతులు రుణమాఫీపై 9499428328కు ఫోన్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని లేదా నేరుగా రుణమాఫీ కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్‌సింగ్, సహాయ సంచాలకుడు దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లోని రుణమాఫీ సహాయ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

పారదర్శకంగా ప్రజాపాలన దరఖాస్తుల సవరణ

ప్రజాపాలన దరఖాస్తుల సవరణ పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ప్రజాపాలన సవరణల కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు సవరణల కోసం వస్తే వెంటనే చేయాలన్నారు. దరఖాస్తుదారులు గ్యాస్ పాస్ బుక్, రేషన్ కార్డు, ఆధార్‌కార్డు తీసుకురావాలని సూచించారు.

నెలాఖరులోగా రుణాలు ఇవ్వాలి

నెలాఖరులోగా మొదటి విడుతలో రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ బ్యాంకర్లను అదేశించారు. కలెక్టరేట్‌లో వ్యవసాయ, బ్యాంక్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల వ్యవసాయ అధికారులు రైతులకు సమాచారం ఇచ్చి బ్యాంకుల్లో రెన్యువల్ చేసుకునేలా చూడాలన్నారు. రోజు వారి ఫిర్యాదులపై సమీక్ష చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ఎల్‌ఎండీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి

ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణ, పరిసరాలు బాగుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ కార్యాయంలోని గ్రౌండ్, మొదటి, రెండో అంతస్తుల్లోని విభాగాలను పరిశీలించారు. రికార్డుల నిర్వహణపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం ముందు సంబంధిత శాఖ, అధికారి హోదా తెలిపే బోర్డులు, బయోమెట్రిక్ మిషన్లను ఏర్పాటు చేయాలన్నారు.

సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలి

హనుమకొండ చౌరస్తా, జూలై 24 : ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను అన్నారు. ఈ నెల 24 నుంచి 30వ తేదీ వరకు అన్ని డిపోల్లో ప్రమాదరహిత వారోత్సవాలు ప్రారంభించారు. బుధవారం వరంగల్-1 డిపోలో జరిగిన కార్యక్రమానికి హనుమకొండ డీటీసీ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ ఏటా డ్రైవర్లలో క్రమశిక్షణ, అప్రమత్తత పెంచేందుకు జనవరిలో రోడ్డు భద్రతా పక్షోత్సవాలు, జూలైలో ప్రమాద రహిత వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏసీపీ మాట్లాడుతూ రోడ్లపై వెళ్లే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వాహనాలు నడపాలన్నారు. డీటీసీ మాట్లాడుతూ ప్రపంచంలో మనదేశం ఫ్యాటల్ ఆక్సిడెంట్లలో ప్రథమ స్థానంలో ఉందని, అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, హెల్మెట్లు, సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. వరంగల్-1 డిపో మేనేజర్ మోహన్ రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్ఎం విజయభాను

జ్యోతి వెలిగిస్తున్న చైర్మన్ తిరుమల్‌రావు, కంపెనీ డైరెక్టర్ శ్రీనివాస్

విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకోవాలి

ఎస్వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు

హసన్‌పర్తి, జూలై 24 : విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకొని, ఇష్టపడి చదివితే లక్ష్యాన్ని చేరవచ్చని ఎస్వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు అనారు. భీమారంలోని ఎస్వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్‌లో పాలిటెక్నిక్, బీటెక్ నూతన విద్యార్థుల కోసం బుధవారం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. చైర్మన్ తిరుమల్‌రావు, క్యాప్ జెమినీ కంపెనీ డైరెక్టర్ (ఎక్స్‌పర్ట్) మణికంఠ శ్రీనివాస్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎస్వీఎస్ విద్యార్థులకు వివిధ మల్టీనేషనల్ కంపెనీల ఎక్స్‌పర్ట్స్‌తో మోటివేషన్ క్లాసులు ఇప్పిస్తున్నట్లు చెప్పారు. నైపుణ్యం గల అధ్యాపకుల వల్లే ఎస్వీఎస్ విద్యార్థులు మల్టీనేషనల్ కంపెనీల్లో మంచి ప్యాకేజీతో ఉద్యోగాలు సాధించినట్లు పేర్కొన్నారు. క్యాప్ జెమిని కంపెనీ డైరెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఏ కోర్సుల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలి, మంచి కంపెనీలో ఉద్యోగాలు ఎలా సాధించాలో వివరించారు.

సఖీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

హసన్‌పర్తి, జూలై 24 : సర్వోదయా యూత్ ఆర్గనైజేషన్, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సఖీ వన్‌స్టాప్ సెంటర్ వారు భీమారంలోని సాయి శివాని, శ్రీచైతన్య డిగ్రీ కళాశాలల్లో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేస్ వర్కర్లు కే హరిత, వినీల మాట్లాడుతూ సఖీ వన్ స్టాప్ సెంటర్ ద్వారా పోలీస్, వైద్యం, న్యాయ, కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నట్లు వివరించారు. చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. వరకట్నం, లైంగిక వేధింపులు, పని చేసే చోట వేధింపులు ఉన్నట్లయితే టోల్‌ఫ్రీ నంబర్ 181, ఆఫీస్ నంబర్ 0870 2452112కు సమాచారం ఇవ్వాలన్నారు.

అవగాహన కల్పిస్తున్న కేస్ వర్కర్లు హరిత, వినీల

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

ఎన్‌హెచ్‌పై గుంతల పూడ్చివేత

శాయంపేట, జూలై 24 : మండలంలోని హనుమకొండ, పరకాల జాతీయ రహదారిపై ప్రమాదకరంగా ఉన్న గుంతలను పోలీసులు బుధవారం పూడ్చివేశారు. హైవేపై గుంతలు అనే శీర్షికతో 'నమస్తే'లో వార్త ప్రచురితమైంది. ఈ క్రమంలో గుంతలు పెద్దవై ప్రమాదకరంగా మారడంతో సీఐ రంజిత్‌రావు స్పందించి మాందారిపేట శివారులో సాయిదత్త క్రషర్ సమీపంలో హైవేపై ఏర్పడిన గుంతలను మొరం తెప్పించి పూడ్చి వేయించారు.

హైవేపై గుంతలను పూడ్చివేయిస్తున్న సీఐ రంజిత్‌రావు

ఇంటింటా జ్వరసర్వే

- సీజనల్ వ్యాధులపై అప్రమత్తం
- జిల్లాలో 15 డెంగీ కేసుల నమోదు

వరంగల్, జూలై 24 : ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ అప్రమత్తం అయింది. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా సిబ్బంది ఇంటింటా జ్వర సర్వే నిర్వహిస్తున్నారు. ప్రతి గ్రామంలో జ్వరంతో బాధపడుతున్న వారి వివరాలు సేకరిస్తున్నారు. వివరాలను రోజు వారీగా డీఎంహెచ్‌వో కార్యాలయానికి పంపిస్తున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను చైతన్యం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 15 డెంగీ కేసులు నమోదయ్యాయి. మలేరియా పాజిటివ్ కేసులు నమోదు కాలేదని వైద్య శాఖ అధికారులు తెలిపారు. డెంగీ కేసులు నమోదైన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. వాంతులు, విరేచనాలు అయిన వారికి ఉచితంగా అందచేస్తున్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ ప్రజలు జ్వరంతో బాధపడుతుంటే వెంటనే దగ్గరలోని పీహెచ్‌సీలకు వెళ్లాలని, డెంగీ కేసులు నమోదైన గ్రామాలకు ప్రత్యేక వైద్య బృందాన్ని పంపిస్తున్నామని తెలిపారు.

ఇంటింటా జ్వర సర్వే చేస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది

మహిళ ఆత్మహత్య

కమలాపూర్, జూలై 24 : మండల కేంద్రానికి చెందిన కొండమీది పద్మ (40) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ హరికృష్ణ బుధవారం తెలిపారు. పద్మ కొంత కాలంగా నడుము నొప్పి, కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతోంది. బాధ భరించలేక జీవితంపై విరక్తి చెంది ఈ నెల 19న పురుగుల మందు తాగింది. ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు చెప్పా రు. భర్త సీతయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఇంటర్ చదవడం ఇష్టం లేక విద్యార్థిని..

గూనిపర్తికి చెందిన బుర్ర హారిక (17) చదవడం ఇష్టంలేక పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నది. సీఐ హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. హారిక పదో తరగతి పూర్తి చేసి ఇంటి వద్ద ఉంటుండడంతో ఇంటర్ చదువుమని తల్లిదండ్రులు మందలించారు. దీంతో మానసికంగా కుంగిపోయి పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. తండ్రి సాంబయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు

ఆలయంలో చోరీ

ధర్మసాగర్, జూలై 24 : స్థానిక పెద్దమ్మ తల్లి ఆలయంలో చోరీ జరిగినట్లు సీఐ మహేందర్ తెలిపారు. కమిటీ చైర్మన్ పిట్టల అశోక్ మంగళవారం గుడిని శుభ్రం చేసి రాత్రి 8.30గంటలకు గుడికి తాళం వేసి ఇంటికి వెళ్లాడు. మరుసటి రోజు ఉత్సవ కమిటీ సభ్యుడు పిట్టల వెంకటేశ్వర్లు అశోక్ వద్ద నుంచి తాళం తీసుకొని ఉదయం 6 గంటలకు ఆలయం వద్దకు పోగా గుడి గేటు తాళం పగులకొట్టి ఉండడం చూసి అశోక్‌కు చెప్పాడు. గుడిలోని అమ్మవారి మెడలోని బంగారు పుస్తెల తాడు, ముక్కుపుడక, నాలుగు వెండి మట్టెలు దొంగలించినట్లు గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయంపై నిరసనలు

- తెలంగాణకు నిధులు కేటాయించకపోవడంపై ఆగ్రహం
- జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు
- కేంద్ర ప్రభుత్వం, ప్రధాని దిష్టిబొమ్మల దహనం

పరకాల/భీమదేవరపల్లి/శాయంపేట/ ఆత్మకూరు/ ఐనవోలు, జూలై 24 : రాష్ట్రంలో 8మంది బీజేపీ ఎంపీలను గెలిపించిన ప్రజలకు కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపిందని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడంపై నిరసన వ్యక్తం చేస్తూ బస్టాండ్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బడ్జెట్‌లో తెలంగాణ పేరును ప్రస్తావించకుండా మోదీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించిందన్నారు. సోదా రామకృష్ణ, రంజాన్ అలీ, గోనాథ్ పాల్గొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మండల సురేందర్ మండిపడ్డారు. బుధవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఆయన మాట్లాడారు. తెలంగాణ నుంచి 8 మంది ఎంపీలను గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం విడ్డూరమన్నారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఈ బడ్జెట్ బాగుందని పేర్కొనడం దారుణమన్నారు. శనిగరం సదానందం, గద్ద కుమారస్వామి, రచ్చ సంపత్ పాల్గొన్నారు. ముల్కనూరులో సీపీఐ నాయకులు బడ్జెట్ పత్రాలను తగులబెట్టారు. రాష్ట్రానికి ఎన్నో హామీలు కురిపించి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ప్రధాని మోదీ విస్మరించారని మండిపడ్డారు. మండల కార్యదర్శి ఆదరి శ్రీనివాస్, కొంగల రాంచంద్రారెడ్డి, మంచాల తిరుపతి, అదరి రమేశ్ పాల్గొన్నారు. ఆత్మకూరులో కాంగ్రెస్ నాయకులు ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. మండలాధ్యక్షుడు కమలాపురం రమేశ్, మాజీ ఎంపీపీ బీరం సునంద-సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బయ్య తిరుపతి పాల్గొన్నారు. దామెరలో ప్రధాని దిష్టిబొమ్మను కాంగ్రెస్ శ్రేణులు దహనం చేశాయి. గుడిపాటి శ్రీధర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మన్నెం ప్రకాశ్‌రెడ్డి, సదిరం పోషయ్య పాల్గొన్నారు. శాయంపేటలో బడ్జెట్‌పై కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి నిరసన వ్యక్తం చేశారు. కేంద్రం కేవలం ఎన్డీయే కూటమి పార్టీలను సంతృప్తి పరిచేలా బడ్జెట్ ప్రవేశ పెట్టిందని విమర్శించారు. మాజీ జడ్పీటీసీ చల్లా చక్రపాణి పాల్గొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు మరోసారి అన్యాయం జరిగిందని సీపీఎం ఐనవోలు మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య విమర్శించారు.

ఆత్మకూరు : మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భీమదేవరపల్లి : మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలను తగ్గించాలి

ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

హనుమకొండ సబర్బన్, జూలై 24 : ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలను తగ్గించి, ఎక్కువ కాలం మన్నికగా ఉండేలా చూడాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి అన్నారు. నక్కలగుట్టలోని విద్యుత్ భవన్‌లో బుధవారం సీజీఎంలు, జీఎంలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎస్పీఎం షెడ్లలో నాణ్యతా ప్రమాణాలతో ట్రాన్స్‌ఫార్మర్లను రిపేరు చేయాలన్నారు. ఎల్కతుర్తి ఎస్పీఎం షెడ్‌ను మోడల్‌గా ఏర్పాటు చేస్తున్నామన్నారు. సబ్ స్టేషన్లను సమర్థంగా నిర్వహించేందుకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను పాటించాలన్నారు. కొన్నిచోట్ల పొడవాటి లైన్లలో ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లు పెడుతున్నామని, వీటి ద్వారా విద్యుత్ సమస్యను త్వరితగతిన గుర్తించొచ్చన్నారు. ములుగు, నర్సంపేటలో ప్రతి 4 కిలోమీటర్లకు ఒకటి చొప్పున పెడుతున్నట్లు చెప్పారు. 33/11 కేవీ సబ్-స్టేషన్లలో రియల్ టైమ్ మానిటరింగ్ అండ్ కంట్రోలింగ్ టెక్నాలజీని తీసుకొస్తున్నామని, దీని వల్ల సబ్‌స్టేషన్లలో లోడ్, పవర్ ఫ్యాక్టర్, ట్రిప్పింగ్స్, బ్రేక్ డౌన్లు, ఎల్‌సీల పూర్తి సమాచారం తెలుస్తుందని, తద్వారా సమస్యను సులభంగా కనుకొనవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డైరెక్టర్లు అశోక్ కుమార్, సదర్‌లాల్, తిరుపతిరెడ్డి, మధుసూదన్, సీజీఎంలు కిషన్, రాజుచౌహాన్, కేఎన్ గుట్ట, జీఎంలు గౌతమ్‌రెడ్డి, నాగప్రసాద్, శ్రీనివాస్, డీఈ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

'భారతీయ జీవన విధానం అత్యుత్తమం'

హనుమకొండ చౌరస్తా, జూలై 24 : భారతీయ జీవన విధానం అత్యుత్తమం అని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి అన్నారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ విశ్రాంత ఆచార్యుడు రామేశ్వరం నిర్వహిస్తున్న 'ప్రొఫెసర్ గజ్జల రామేశ్వరం ఇంటర్నేషనల్ నాచురోపతి లైబ్రరీ, రీసెర్చ్ సెంటర్' 6వ వార్షికోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అంతరించిపోతున్న సహజసిద్ధ పద్ధతులు మరుగున పడుతున్నాయన్నారు. లైబ్రరీ సైన్స్ విభాగాధిపతి రాధికారాణి, విశ్రాంత ఆచార్యులు గిరీశం, సత్యనారాయణ, విద్యాసాగర్‌రెడ్డి, చిలుముల్ల సుధాకర్, లక్ష్మణాచారి, రాజ్‌మహ్మద్, ఆర్‌జే ప్రసాద్, రఘురామయ్య, శంకర్ పాల్గొన్నారు.